
# కోనేటి ముత్యాలు



భార్గవీ చంద్ర

ప్రపంచంలో రాజకీయ నాయకులంతా చేస్తున్న పాపాల బరువంతా తానే మోస్తున్నట్లుగా భారంగా, మెల్లిగా స్టేషన్లో రైలాగింది. లోకమంతా తగలడిపోతూంటే తలోవైపూ పరిగెత్తేరకంగా జనమంతా అటూ యిటూ హడావుడిగా అర్జంటుగా కదిలేరు.

క్షణంలో స్టేషనంతా కంగారుగా తయారయింది.

మూర్తి నుంచున్న చోటునించే కంపార్టుమెంటుల వేపు చకచకా చూపుల్ని తిప్పేడు. అలా ఒకటికి పదిసార్లు ఎన్నిసార్లు చూసినా వెదుకుతూన్న మనిషి కనిపించలేదు.

ఒకటీ.. రెండూ.... మూడూ....

అలా క్షణాలుదొర్లిపోతున్నాయి.

సందడీ అంతా మెల్లిమెల్లిగా తగ్గుతోంది

అయినా—కనిపించాల్సిన మనిషి కనిపించలేదు మూర్తికి.

చివరిసారిగా వెదుకుదామనుకున్నాడు.

ట్రెయిన్ మొదటికంటా వెళ్ళి ఇంజన్ దగ్గిర్నుంచి చివరివరకూ ఒకటొకటే కంపార్టుమెంట్ వెదికేడు.

వొస్తానన్న మనిషి రాలేదు.

మూర్తికి విసుగేసింది.... చిరాకేసింది.

"వెధవ ఎప్పుడూ ఇంతే ... ప్రతిపనీ ఇలాగే చేస్తాడు.... ఎన్నిసార్లు చెప్పినా తన పద్ధతి ఇంతే.... ఎలాగో వీడు బాగుపడ్డం?" అనుకున్నాడు.

తన బాధ్యత అయిందనిపించుకున్న మూర్తి. "ఇంకెంతసేపని వెదకనూ? మనిషి వొచ్చిన జాడే లేకపోతే ఇక వెళ్ళిపోవటం మంచిది" అనిన్నూ అనుకుని గేటుకేసి కదిలేడు.

"మూర్తీ!"

చలపతి గొంతు కాదది.

మొగాడిది కాదు.

ఆడగొంతుక!

చటుక్కున ఆగేడు.

"తనని కాదేమో! ఈ పదేళ్ళుగా అందరికీ దూరమై ఒంటరిగా బ్రతుకుతున్నాడు. ఈ పదేళ్ళ జీవితంలో ఏ ఆడవాళ్ళతోనూ పరిచయం లేదు. ఒకవేళ తనని కాదేమో" అని అనుకున్నాడు మూర్తి.

"మూర్తీ! ఇటు ... ఇక్కడ...."

మూర్తి అటుకేసి చూచేడు—

"రాధ!"

రాధ!!

అవును రాధే!!!" అత్యంతానందంతో మూర్తి చకచకా రాధ నామస్మరణ చేసేడు.

"ఎన్నేళ్ళకెన్నేళ్ళకు" అనుకున్నాడు మూర్తి.

రాధ కూర్చున్న పెట్టెవేపు అడుగు కదిపేడు.

దగ్గిరగా వొచ్చేడు.

కిటికీ కవతలి వేపు రాధ-

ఇటేపు తనూ-

....అవతల అందాన్నంతా కలబోసి తీర్చిదిద్దిన బొమ్మ-

....ఇవతల నిరీక్షణనే ఒళ్ళంతా నింపుకుని బ్రతుకుతూన్న జీవితం-

....అటేమో అందని ఆనందం!

....ఇటేమో మోడుబారిన బ్రతుకూ!!!

మూర్తి నిస్తబ్ధతని తను భరించలే

రానన్నట్లుగా, "బాగున్నావా మూర్తీ!" అంది రాధ!

కలల్లోంచి, ఆలోచనల బరువుల్లోంచి మూర్తి ఇందికి దిగేడు.

"ఎన్నేళ్ళకెన్నేళ్ళకి రాధా! మళ్ళీ నిన్ను జీవితంలో చూస్తాననుకోలేదు."

"బాగున్నావా మూర్తీ!"

"అప్పటికప్పుడే పదేళ్ళయిపోయింది గదూ రాధా. మనం విడిపోయి. పదేళ్ళ తర్వాత ఇలా కలుసుకోవటం ఎంత చిత్రం...? వెధవ దలంపిరాడు ఈ బండికి రాకపోయేనేంగానీ మవు....మళ్ళ ఇలా కలవటం ఎంత అదృష్టం చేసుకున్నానో....నీ కోసం....రాధా! నీలో మాత్రం ఏ మార్పూ రాలేదుస్మా"

"మూర్తీ! నువు కులాసాగా వున్నావా?"

"ఈ పదేళ్ళనుంచి నిన్ను ఎన్నిసార్లు గుర్తుకు తెచ్చుకున్నానో తెలుసా రాధా? ప్రతిరోజూ....ప్రతి నిమిషం.... ప్రతిక్షణం మళ్ళీ ...మళ్ళీ గుర్తుకు వొస్తా! తెలుసా రాధా! నా జీవితంలో, మనం విడిపోయిన దగ్గర్నుంచీనూ, గతంలో నీతో గడిపిన కాలం ఆలోచనల్లోనే నా బ్రతుకు గడిచిపోతుందేమోననుకునేవాణ్ణి! నేను కళ్ళు తెరిచి బ్రతికినా, కళ్ళుమూసుకుని బ్రతికినా నీ రూపమే!"

"మూర్తీ!" కాస్త మందలింపుగా, గొంతు పెద్దదిచేసి విసుక్కున్న పద్ధతిలో అన్నది రాధ.

మూర్తి తేరుకుని చుట్టూ చూసేడు.

పెట్టెలో రాధ కటూ యిటూ వున్నవాళ్ళు తనని వింతగా పిచ్చాడిలా చూస్తున్నందుకు సిగ్గుపడి తనని తాను తమాయించుకుని. మరో క్షణానికి తనవేపుకి తమరు చూసుకున్నాడు.

తన క్షణంలో ప్లాట్ ఫారమ్మీద అక్కడి కక్కడే యుగాలవరకూ ఉండిపోయే బండ రాయిలా అయిపోట్టూ, కిటికీల వూచలు పెట్టెలో ఆ బండ రాయికి చేయన గాకుండా కకీటిలో ప్రాణమున్నంతవరకు దూరమై పోయేం దుకే నిశ్చయించుకున్నావిలా కంపార్టుమెంటులో అందమైన బొమ్మలా రాధా కనిపించింది.

రెండుమూడు క్షణాలవరకూ మూర్తి ఇంకేమీ మాట్లాడలేకపోయేడు.

అందుకని రాధ "నువు బాగున్నావా మూర్తీ!" అంది.

"ఊఁ" అన్నాడు మూర్తి.

"కులాసాగా యేనా?"

"ఊఁ"

"జీవితంలో లోటేమీ లేకుండా...."

"ఆఁ. అవును!" అని అనేసి 'ఎంత వెర్రివాణ్ని! అడుగుతోంది రాధ? తనతో గడపాల్సిన జీవితమంతా తనని వొదిలేసి, తను లేకుండా....పైగా....లోటేమీలేకుండా బ్రతుకుతున్నావా అని ఎందుకు అడుగుతోందసలు' అనుకున్నాడు.

• • •

పదేళ్ళ క్రితం

విశాఖలో—

అప్పటికి మూర్తి మడతనలగని మల్లె పువ్వులాంటి తెల్లదనంతో మెరిసిపోయే



భార్గవీచంద్ర

బట్టల్లో, క్రిల్ క్రిమ్ జుత్తుతో, షోగ్గా నల్ల కంటద్దాల్లో బీచికొచ్చే రోజుల్లో—

ఓ సాయంత్రం—

రాధ రాజాగ్గా రాజహంసలా మెల్లగా యిసకలో నడిచివొస్తూ ఉంటే, రాధకోసం గంటక్రితం వొచ్చిన మూర్తి. వొస్తున్న రాధని చూసి మెల్లిగా కళ్ళుమూసుకుని. తలతిప్పి సముద్రాన్ని చూసి ఆ తర్వాత మెల్లిగా తలపైకెత్తి ఆకాశంకేసి చూసేడు. అప్పుడక్కడతనికి ఆకాశంలో మబ్బుల్లో దేవుడు కనిపించేడు. అలా దేవుడు కనిపించగానే భక్తిగా రెండుకళ్ళూ మూసుకుని "దేవా! నాకీ బ్రతుకెలాగూ ఇచ్చేవు గాబట్టి బ్రతుకుతోపాటు హాయైన మనసునూ ఇచ్చేవు గాబట్టి నువు నా కోరికను కాదనకు స్వామీ! నిజం—నువు లేకుండా గుడి వుండనట్టూ, లోకం వుండనట్టూ నేను రాధ లేకుండా బ్రతకలేనుస్వామీ—నాకు రాధ నివ్వు దేవా?" అని ప్రార్థించేడు.

సరిగ్గా అలా దేవుణ్ణి ప్రార్థించగానే రాధ అతని దగ్గరగా వొచ్చి యిసకలో అతని ప్రక్కనే కూచుని తలదించుకుని. యిసకలో కుడిచేతి చూపుడువేలుతో సుతారంగా గీతలు గీసింది. మూర్తి తన ప్రార్థన అవగానే రాధకేసి చూసేడు....

రాధ ఏమీ మాట్లాడేదు.

మూర్తి మాట్లాడేడు.

అతను రాధకేసి చూసేడు.

మరోసారి చూసేక మూర్తి, "అదేం రాధా అలా వున్నావూ?" అని అడిగేడు.

రాధ మళ్ళీ మాట్లాడేదు.

మూర్తి ఇంకేమీ అడక్కుండా మౌనం వహించేడు.

అలా చాలాసేపు మౌనం వహించేక మూర్తికిహ సహనం చచ్చింది. అందుకని "నాకేదేం బావుణ్లేదు రాధా! అందమైన ఈ సాయంత్రంలో ఓ అబ్బాయీ, ఓ అమ్మాయీ ఏకాంతంగా ఇలా సముద్రపొడ్డున కూచుని ఏమీ మాట్లాడుకోవటం లేదంటే దేవుడి క్కూడా కోపం వొచ్చేస్తుంది........అలా కోపంవొస్తే దేవుడేం చేస్తాడో తెలుసా ?- తెలుసా....'ఇద్దరికీ పడదు కామోస' ని మనల్ని విడదీస్తాడు రాధా!" అన్నాడు మూర్తి రాధకేసిచూస్తో.

ఈ మాటవిన్న రాధ చటుక్కున తలెత్తి మూర్తికేసిచూసి మళ్ళీ తలదించుకుని యిసకలో గీతలు గీస్తూ........క్షణం తర్వాత...." నిజంమూర్తీ! నువు నమ్మవు. దేవుడికి నిజంగానే యిష్టంలేదు మనం ఒకటయ్యేందుకు! నీతో ఆమాట చెప్పేందుకు దేవుడికి భయం. నాతోచెప్పేడు. దేవుళ్లాంటి అన్నయ్యకి మన విషయం తెలిసిపోయింది. ఆయనకిష్టంలేదు మనం ఇలా కలవటం... తిరగటం.....ఒంటరిగా ప్రక్క ప్రక్కనే కూచోటం....పెళ్ళి చేసుకోవాలనుకోటం! అందుకే ఆయనివాళ ఖచ్చితంగా చెప్పేడు.నివ్వొదిలిపోమ్మేను....ఆయన నసేమీ ఒప్పుకోలేను. నీకు తెలీదు మూర్తీ! నెలక్రితం మన విషయం ఆయనకి తెలిసిందట. నిన్నుకూడా ఆ మధ్య

ఎప్పుడో బజార్లో చూసేట. నువ్వు నచ్చేవు గానీ.... ఇవ్వాళ్టితో నువ్వంటే అసహ్యంకూడా వేసింది. ఎందుకో........ఎందుకో తెలుసా మూర్తీ!


"విను....

"అతనిపేరు హరిప్రసాద్! అతను కూడా నీకుమల్లే ఇక్కడికి, విశాఖకి చదువుకొనేందుకు వొచ్చేట్ట. నాకో అక్కయ్యుండేది. దానిపేరు సుమతి. మనకిమల్లే వాళ్ళూ కాలేజీలో ఒకళ్ళకొకళ్ళు పరిచయమయ్యేర్ట. వాళ్ళిద్దరికీనూ ఒకళ్ళంటే మరొకళ్ళకి చచ్చేంత ప్రేముండేదిట. అందుగని మా అక్కయ్య మా అన్నయ్యకి చెప్పిందిట. గానీ.... కొన్రోజుల గడిచేక మా అక్కయ్య సుమతి.... ఎందుకనో చనిపోయింది.... అది చనిపోవటం నాకింకా పదేళ్ళు రాక ముందే. అప్పటికి సరిగ్గా నాకు తెలియకపోయింది - అదెందుకు చనిపోయిందో? కాని.... ఇవాళ మా అన్నయ్య, నీలాంటి అన్నయ్య నిజం చెప్పేడు-సుమతి ఎందుకలా నాకారోజుల్లో తెలీనంత హఠాత్తుగా చనిపోయిందో చెప్పేడు....

"వాళ్ళు ప్రేమ పెళ్ళి చేసుకుందామనుకునే వరకూ వచ్చిందిట హరిప్రసాదుగారు "నిన్నే తప్ప ఇంకెవ్వర్నీ పెళ్ళిచేసుకోనూ" అని మాటిచ్చి మా అక్కయ్యని ఎంతో ప్రేమగా దగ్గిరగా తీసుకుని ముద్దెట్టుకున్నాట్ట.

"ఆ ముద్దు....మా అక్కయ్య, ఆ ప్రేమికుడు వాడిచ్చిన మొదటి ముద్దుకే పరవశించిపోయి. దానితరువాత ఏంచేసినా సంతోషంగా అనుభవించి చేతులు కట్టుకుని కూర్చుండిపోయింది. అలా అతను తన కాబోయే భార్యను అగ్నిసాక్షిగా పవిత్రంగా నలుగుర్లో భార్యగా స్వీకరించకుండానే శోభనం చేసుకున్నాడు. అలా ఎన్నిసార్లో అక్కయ్యని ప్రేమగా దగ్గిరగా కూచోబెట్టుకుని. ప్రేమపక్షులకి మల్లే నీటుగా హాయిగా ఏ బాధల్లేకుండా పెళ్ళిని ఎప్పటికప్పుడు దాటేస్తూ పక్షులంటగానే ఉండిపోయేట్ట. రోజులు గడిచేయి. అతను పాసయ్యేడు. మాపిచ్చిదేమో చక్కా పీలయిపోయిందిట. అప్పుడే దానికి నెల తప్పిందిట కూడా! మరో నెలకి మా అన్నయ్యకీవిషయం తెలిసి, సుమతిని నిలదీసి అడిగేడట. అపునన్నది సుమతి. మొదట వెత్తినోరూ బాదుకుని, తరువాత అర్థం చేసుకుని అతని ఊరికివెళ్ళి హరిప్రసాదాన్ని కలిసేట్ట. విషయంచెప్పి 'అయ్యా, విషయం ఇదీ – ఏమిటి దీనికి మీ జవాబూ, అని అడిగితే దానికి ఆ హరిప్రసాదం రెండుక్షణాలూ ఆలోచించుకుని లోకకల్యాణం కోసం తనా "విషయానికి" పరిష్కారం చెప్తున్నవాడికిమల్లే ఆలోచించి "మూడో బుర్రకి కూడా ఈ విషయం దాటకుండా మీ సుమతిని మరో చోటికి తీసికెళ్ళి, డబ్బూ, ఓపికావుంటే మరో వూరికిగాని తీసికెళ్ళి "ఎబార్షన్" చేయించి సుబ్భరంగా పెళ్ళి ఏర్పాటు చేసుకోండి' అని చెప్పేట్ట. తల వొంచుకోవల్సిందీ. ఎవరేమన్నా కళ్ళుదించుకోవల్సిందీ. ఎవడేం చేసినా నోరుమూసుకోవాల్సిందీ మా దేవుడుగారే గానిట్టి చేసేదేంలేక చక్కా అతనిచ్చిన "సలహా" ఆ ఊర్నించి విశాఖపట్నం భద్రంగా తెచ్చి సుమతికి చేర్చేర్ట.

"అయినా పాపం! మా పిచ్చిముండ ఆ "సలహా"ని నమ్మక కొంతకాలం ఊరుకుని



మీకు మీ కుటుంబానికీకూడా నిరవధికరము, సంతృప్తికరము అగు దీర్ఘకాలపు సంతోషాన్ని కల్గించుకోండి! శుభస్య శీఘ్రం— ఈ రోజే ప్రారంభించండి డబ్బు లేదనే కష్టం లేకుండా ముందు జీవితానికి ఆదాచేయటం మొదలుపెట్టండి.

ఈ పండుగ ఆనందాన్ని యావజ్జీవం అనుభవించండి!

I.O.B. మార్గమొకటుంది. I.O.B.లో మీరు ఆదాచేసుకోటానికి సహాకరించేందుకు మాకు అనేక లాభకరమైన ప్రణాళికలున్నాయి. ఒక్కసారి దగ్గరి I.O.B. ఏజెంటు దగ్గరకు వెళ్లండి. అతడు మీ ఆదాలను పెంపొందిస్తాడు మీ కాతడు యావజ్జీవితపు మిత్రుడవుతాడు.

I.O.B. మీ పరిచయానికి చిన్నదైనా మీ సేవకు పెద్దది

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
సెంట్రల్ ఆఫీసు: 151 మౌంట్ రోడ్, మద్రాసు-2.

IOB/5415

ఎదురుచూసి, నిరీక్షణలో నీరసించిపోయి కుందనబొమ్మలాంటి మా అక్కయ్య మరీ కుంగిపోయి....భోజనం మానేసి, నిద్ర మానేసి-ఏమిటో పిచ్చిదాన్లా అయిపోయి. ఓ రోజు రాత్రి ఇంట్లోంచి మాయమైపోయి, మర్నాటిపొద్దుటికల్లా పెరట్లో బావిలో కనిపించిందిట.

'అయ్యో.....మూర్తిగారూ......అదీ విషయం.'

'అదీగాక మరో విషయం మీరు ప్రేమ జీవిగారి తమ్ముడుగారేనని మొన్నీ మధ్యనే మా దేవుడికి తెలిసిందీ—అందుకే మనం విడిపోటం మీ దేవుడికిష్టం.' అంటూ కళ్ళలో నీళ్లు సుళ్లు తిరుగుతుండగా గబుక్కున ఇసుకలోంచిలేచి మూర్తికి చటుక్కున నమస్కారంచేసి చరచరా వెళ్ళిపోయింది.

మూర్తి అంతసేపూ వింటున్నవాడు....అలాగే చాలాసేపు ఉండిపోయేడు కదలకుండా!

అతని చూపులకి క్షణక్షణానికి దూరమవుతూ రాధ వెళ్ళిపోతున్నా మూర్తి ఆలోచనల్లో మటుకు హైదరాబాద్‌లో ఆఫీసర్ హోదాలో, నాలుగొందల అద్దె బంగళాలో నలుగురు పిల్లలతోనూ, ఓ బొచ్చుకుక్కతోనూ, డబ్బున్న పెళ్ళాంతో మూకాలం వెళ్ళబుచ్చుతూన్న హరిప్రసాద మనే అన్నయ్య గుర్తుకొచ్చేడు. ఆలోచనల్లోకొచ్చిన హరిప్రసాదం 'ఒరే! అబ్బాయీ... మూర్తీ....ముద్దులతమ్ముడూ-మవ్వ నవలలూ, సినిమాలూ చూసీ ప్రేమ మీద గొప్ప ఊహాగానాలు అవీ పెట్టుకోకూ జీవితమంటే కేవలం ఆడదీ, డబ్బూ మరా!" అని సలహా యిచ్చే నట్టనిపించింది.

అంతే....ఆ తర్వాత క్షణాని రాధ గుర్తుకొచ్చి కళ్ళని ఎంత విప్పార్చుకు చూసినా రాధ అతనికి కనిపించలేదు

మర్నాడు—

ధైర్యంగా రాధ వాళ్ళింటికి వెడితే ఆ క్రితం రాత్రే రాధ ఊరు వాడిపోయి తన స్నేహితురాలింటికి వెళ్ళిపోయిందని తెలిసింది.

• • •

"నిజంగా కులాసాగానే వున్నావా మూర్తీ!''

గళంలోంచి తేరుకుని తలని "వూ" అన్నట్టుగా వూపుదామనుకుని మానేడు.

క్షణండాకా ఏమీ మాట్లాడకపోతే రాధే-

"నిజమే. మనం విడిపోయి అప్పుడే పదేళ్ళయిందేమో....గానీ, నాకు మటుకు బాగా నమ్మకముంది-నువు తప్పకుండా జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు కనిపిస్తావని!'' అన్నది.

జీవితాన్నంతా ధారాదత్తంగా భగవంతుడికి అర్పించి కోరుకున్న కోరికలా ఓ వెలుగు రాధకళ్ళల్లో వెలిగింది. ఆ వెలుగుని తాను చూసేందుకి భయంవేసింది గాబోలు. మూర్తి రాధకళ్ళలోకి చూడ్డం మానేసి చటుక్కున చూపుల్ని కిందకు దింపేసుకున్నాడు—

—దింపేసుకుని "నేను పెళ్ళిచేసుకున్నాను రాధా!'' అని అన్నాడు.

హఠాత్తుగా, వినరానిదేదో విన్నంతగా కళ్ళు మరీ విశాలంగాచేసి మూర్తికేసిచూసి కాస్సేపటిదాకా ఏమీ మాట్లాడకుండావుండి, తర్వాత చిరునవ్వును పెదాలమీద చిలికి "పోన్లె. ఇప్పటికైనా జీవితంలో స్థిరంగా నిలబడగలిగే వన్నమాట! సంతోషం.... బైదిబై కంగ్రాచ్యులేషన్స్! ఎప్పుడూ పెళ్ళిచేసుకున్నది!" అని అడిగింది?

"ఐదేళ్ళయింది...." తలొంచుకునే అన్నాడు మూర్తి.

"అయితే ఎంతమందీ?''

ఇద్దరూ! ఒకబ్బాయి, తర్వాతో అమ్మాయీ! భయంభయంగా అన్నాడు తలొంచుకునే.

"సంతోషం!" మెల్లిగా నిట్టూరుస్తూ కిటికీకేసి తలతిప్పింది రాధ.

"మరి... మరి రాధా నువుకూడా పెళ్ళి చేసుకున్నావా?'' ఆత్రంగా అడిగాడు మూర్తి.

క్షణంపాటు మూర్తికేసిచూసి తర్వాత, "షరామామూలే. నువ్వనుకున్నావోలేదో గాని నేనుమటుకు ప్రేమా, పెళ్లీ వేరుకాదనే నిశ్చయానికి మనం విడిపోయిన తర్వాత మూడుసంవత్సరాలకొచ్చాను. అందుకని నీకుమల్లే నేనూ పెళ్లిచేసుకున్నాను. మావారు పట్నంలో బ్యాంకిలో ఏజెంటుగా వున్నారు. అన్నయ్య దగ్గర్నుంచొస్తున్నాను," అన్నది గబగబా పాఠంవొప్పగించేసినట్టు.

మూర్తి తదేకంగా రాధ కళ్ళల్లోకి చూస్తూంటే రాధ కళ్ళు మరోవేపుకి తిప్పుకుంది.

రాధని ఓ విషయం అడుగుదామా వద్దా అనుకుని చాలాసేపు సందిగ్ధంలో పడి తర్వాత....

"రాధా!— మరీ ...." అని ఆగిపోయేడు.

గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. మెల్లిగా తన నుదుటిన చిరుచెమట పడుతున్నట్టుగా ఫీలయ్యేడు.

"ఏమిటి?" రాధ ప్రశ్నార్థకంగా మూర్తికేసి చూసింది.

"మరీ....మరీ....ఏం లేదు....కాదు....నువు....నీ అడ్రెసిస్తావా!" కంగారుగా అడిగేడు.

క్షణం నివ్వెరపోయి "వొద్దు మూర్తీ! వొద్దు. మన మధ్య యింక ఉత్తరాలు వుండటం బావుండదు. అవి మన జీవితాల్లో మళ్ళీ ఏం ముప్పును తెచ్చిపెడతాయో.... వొద్దు. వొద్దు యిలాగే జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు తప్పిపోయేరోగా కలసికపోము. అప్పుడే మరవకుండా కనీసం గుర్తుంచుకుని పలకరిస్తే చాలు. అదే పదివేలు. తృప్తిగా చావొచ్చు."అంది. అలా అంటూన్నప్పుడు రాధ కళ్ళల్లో ముత్యాల్లా నీరు నిల్చింది.

ఆ ముత్యాల్ని క్రిందికి జారనీయకుండా భద్రంగా తీసుకుని హృదయంలో దాచుకుందామనుకున్నాడు మూర్తి. కాని రాధ .. రాధ....రాధ మరొకరిదయిపోయిందన్న నిజం ఆ ఆలోచనని భగ్నం చేసింది.

"పోన్లే రాధా! నిజమే .... నేన్నిన్ను మరువను. మరి నువ్వూ నన్ను మరవకు- ప్లీజ్!'' అన్నాడు,

ఈ మాటంటూన్న వేళ్ళ రైలు మెల్లిగా కదులుతోంది.

"వుంటాను మూర్తీ!" నీళ్ళు నిండిన కళ్ళని టపటపలాడిస్తూ కిటికీలోంచి కొద్దిగా బయటకి తలవొంచి అన్నది.... తన వెనకాల వెయ్యిమంది జనం తనని తరుముతూ వున్నదానిలా ఏమిటో భయంగా గుండెలు చప్పుడు చేస్తోంటే. ముత్యాలు నిండిన కళ్ళకి మూర్తి మసగ్గా కనిపిస్తూ వుంటే. క్షణక్షణానికి మూర్తికి దూరమై

WITH BEST COMPLIMENTS FOR DIWALI.

Grams : 'RAMASANITARY'

Phones { 4219 H. O / 2417 B. O / 7767 Resi

SREERAMA SANITARY STORES

Sanitaryware Wholesale & Retail Merchants & Contractors,

Sivalayam St, Vijayawada-1.
B. O. Prakasam Road, Vijayawada-2.

Distributors : E. I. D- Parry Ltd., 'Parryware, Sanitaryware'
'Charminar' Brand Asbestos Sheets & Pipes,

Deal in : G.I.Pipes, Cast Iron Pipes, Stoneware Pipes with Specials, Chips, Oxides white Cement, Glazed Tiles, BasinFittings and Vitrum Venetian Tiles etc. Available in Indian and Foreign make.

పోతోంది రాధ.

రాధ అలా దూరమైపోతోంటే ప్లాట్‌ఫారమ్మీద చివరికంటా నించుని తనకేసి చేయి వూపుతూ కిటికీలోంచి కనిపిస్తూన్న రాధకి వీడ్కోలుగా తనూ చేయి వూపేడు.

మెల్లిగా రైలు చూపుకి దూరమయిపోయింది.... మెల్లిగా వెనక్కి తిరిగేడు మూర్తి.

అడుగు వేయబోయి ఆగేడు,

చేత్తో కళ్ళు తుడుచుకుంటూ మూర్తి ఆకాశంకేసి చూసేడు. అప్పుడు ఆకాశంలో మళ్ళీ తనకి పదేళ్ళ క్రిందట దేవుడు కనిపించేడు.

అందుకని మూర్తి, "భగవాన్! జీవితంలో ఎప్పుడూ తప్పటడుగయినా వేయని వాణ్ణి మొదటిసారిగా అబద్ధమాడేను. నన్ను క్షమించు. నాకింకా పెళ్ళికాలేదని, ఇంతవరకూ నేను తన జ్ఞాపకాల్లోనే, వాటి ఆసరాతోనే బ్రతుకుతున్నాననీ రాధకి యింకా తెలీదు. అందుకు నీకు ఎంతో ఋణపడ్డాను. పోన్లే తనయినా పెళ్ళి చేసుకుని సుఖంగా వున్నది.' అని అనుకున్నాడు.

రైల్లో కిటికీలోంచి రాధ-

అదే సమయాన ఆకాశంలోకి చూస్తో- "దేవా! మూర్తయినా పెళ్ళిచేసుకు సుఖపడ్తున్నాడు. మూర్తికింకా నేను పెళ్ళి చేసుకోలేదని తెలియనందుకు నీకెంతో ఋణపడ్డాను. కాని.... కాని.... ఓ దేవా.... నేను, తను నాకిచ్చిన ప్రేమని ఎలా మర్చిపోయి ఇంకీ పెళ్ళి చేసుకోను? నా మనసుకు ఎప్పుడో మూర్తితో పెళ్ళయిపోయిందిగదా...." అని అనుకున్నది.

□●□